మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు 8

# రైతు పండించిన ప్రతి గింజను కొంటాం

## - ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించి రైతులు మంచి ధర పొందాలని, అలాగే ప్రతి గింజ కొంటామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. బుధవారం మరికల్ మండలం తీలేరు ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం రైతన్నల శ్రేయస్సుదృష్ట

# కల్వకుర్తిలో ఎర్రకుంట కబ్జా...!

- కొందరు యదేచ్చగా ఆక్రమించుకుంటున్న వైనం
- రోజురోజుకు అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాలు..!
- ప్రభుత్వ ఆస్తులపైన అధికారుల నిర్లక్ష్యం..!



ఎర్రకుంటలో ఇండ్ల నిర్మాణం కోసం చేపట్టిన స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 99లో 8ఎకరాల్లో ఉన్న ఎర్రకుంట రోజురోజుకు కబ్జాకు గురవుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు వాపోయారు. రాత్రికి రాత్రి కొందరు నకిలీ పత్రాలు సృష్టిస్తూ యదేచ్చగా పునాదులు పోసి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు, ఎర్రకుంట కబ్జాకు గురవుతుందని గతంలో ఎన్నో ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోయారు, ఇటీవల మున్సిపల్ అధికారులకు ఎర్ర కుంటలో ఇండ్ల నిర్మాణం కోసం పునాదులు పోస్తున్న విషయం తెలిసిన పట్టించుకోకపోవడంతోనే పిల్లర్ గుంతలు తీసే స్థాయికి వెళ్లిందని ప్రజలు పేర్కొంటున్నారు, అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాలు కాపాడాల్సిన అధికారులే ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ నిర్లక్ష్యం చేయడంతోనే ఎర్రకుంట కబ్జాకు గురైందని ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎర్రకుంట కబ్జాకు గురికాకుండా కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### రెండు రోజుల్లో ఎర్రకుంటను సర్వే చేయిస్తా.



సర్వేయర్ అందుబాటులో లేడు, మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 99 లో ఎర్రకుంట ను రెండు రోజుల్లో సర్వే చేయిస్తా. ఎర్రకుంట ను ఎవరు కబ్జా చేసిన సహించేది లేదు. గతంలో ఎవరైనా కబ్జా చేసిన ఆ స్థలాలను స్వాధీనం చేసుకుంటాం.

*- తాహసిల్దార్ ఇబ్రహీం.*

### హద్దురాళ్ళు గుర్తిస్తే కంచె ఏర్పాటు చేయిస్తా.



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 99 ఎర్రకుంటలో హద్దు రాళ్లను రెవిన్యూ అధికారులు గుర్తిస్తే వెంటనే కంచె ఏర్పాటు చేయిస్తా. కంచె ఏర్పాటుకు ఎన్ని లక్షలైనా వెనుకాడేది లేదు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నా కాపాడుతాం. ఎర్రకుంటలో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న విషయం ఇటీవల తమ దృష్టికి వచ్చింది. పునాదులు పోసిన సమయంలో పనులు ఆపడం జరిగింది, పిల్లర్ గుంతలు తీసిన విషయం ఇప్పుడే తెలిసింది, వెంటనే టౌన్ ప్లానింగ్ సిబ్బందిని పంపించడం జరిగింది, ఎర్రకుంటలో ఎవరు పిల్లర్ గుంతలు తీశారో వారిని గుర్తించి నోటీసులు ఇస్తాం. వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం, ప్రభుత్వ స్థలాలను ఎవరు కబ్జా చేసినా చర్యలు తప్పవు.

*- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్..*

# మన అందరి లక్ష్యం ఒక్కటే కావాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్ విద్యా నిధికి భారీ విరాళం ఇచ్చిన మహబూబ్‌నగర్ టీఎన్జీవో సంఘం సభ్యులు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** వివిధ రంగాల్లో ప్రజలకు సేవ చేస్తున్న మన అందరి లక్ష్యం ఒక్కటే కావాలని, అది మహబూబ్‌నగర్ అభివృద్ధే అయ్యి ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ఓ కార్యక్రమంలో, మహబూబ్ నగర్ "విద్యా నిధికి" టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల భారీ విరాళాన్ని ఎమ్మెల్యే సమక్షంలో టీఎన్జీవో నాయకులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది గొప్ప మార్పు అని నేను భావిస్తున్నాను అని, పేద విద్యార్థుల కోసం సమకూర్చే విద్యా నిధి అనే యజ్ఞం లో మీరు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. మీరు ఇచ్చే ప్రతి పైసా కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల విద్యకోసం, పాఠశాలలో అవసరమైన వనరులు సమకూర్చడం కోసం, విద్యార్థులకు స్కిల్స్ పెంచడానికి, సాంస్కృతిక వారసత్వాన్ని అందించడానికి, సమగ్రమైన అభివృద్ధి కోసం ఈ మహబూబ్ నగర్ విద్యా నిధిని వినియోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంచి కనుమరుగు కాలేదని, ఇంకా మనుషుల్లో మంచి దాగుందన్న విషయం సుస్పష్టంగా నిరూపణ అయిందన్నారు. జిల్లా కలెక్టర్ కూడా ఈ మహబూబ్ నగర్ విద్యా నిధికి చేయూత ఇస్తున్నారని ఆయన చెప్పారు. విద్యా వైద్య రంగంలో గత పది సంవత్సరాలు మనం చాలా వెనుక మిగతా 2లో

# పన్నుల సేకరణలో పనితీరు భేష్

- 2023-24 లో రూ. 4.43 కోట్లు ఆస్తి పన్ను వసూలు కాగా, 2024-25 లో రూ.5.55 కోట్లు వసూళ్లు
- సిబ్బందినీ అభినందించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆదర్ష్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలులో సిబ్బంది 2024-25 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచారు. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 లో ఆస్తి పన్నులు రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యంలో 50.78% లక్ష్యాని సాధించగలిగారు. ఇక నల్ల పన్నుల విషయానికి వస్తే 2023-24 లో రూ. 35.63 లక్షలు వసూలు కాగా, 2024-25 లో రూ.1.27 కోట్లు వసూళ్లు చేసి, మొండి బకాయిలను రాబట్టారు. మొత్తంగా చూస్తే సెల్ఫ్ అసెస్మెంట్లు, ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, తై బజార్ వేలం, దుకాణాల అద్దెలు, భవన అనుమతులు, మొత్తం కలిపి రూ. 11.29 కోట్ల వసూలు చేసి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చారు. ఎన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వనపర్తి ఈ ఏడాది పన్నుల వసూళ్లు చేయడంలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మిగతా మున్సిపల్ సిబ్బంది బాగా శ్రమించారు. 19 బృందాలను ఏర్పాటు చేసి పన్నుల బకాయి దారులు అందరికీ నోటీసులు అందజేయడం, మైక్ ఆటోల ద్వారా అనౌన్స్మెంట్ చేయించడం, వినియోగదారుల ఫోన్లకు బల్క్ మెసేజ్లు పంపించడం వంటివి చేయడం జరిగింది. ఇవే కాకుండా పట్టణం యందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, శానిటేషన్ వాహనాల ద్వారా పన్ను చెల్లింపుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. పన్నుల వసూళ్లలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ఉదయం నుంచి రాత్రి దాకా బాగా శ్రమించడం జరిగింది. వారికి అభినందనలు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఐడీఓసీ సమావేశం హాల్ నందు వరి ధాన్యం కొనుగోలు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-2025 యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్యాడీ క్లీనర్లు,తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు,అవసరమైన గన్ని సంచులు,టార్పాలిన్ కవర్లు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు.తేమ శాతం నిబంధనల కంటే తక్కువగా వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, ఆలస్యం చేయకుండా కేంద్రాల్లో నిల్వగా ఉంచే పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని,ప్రతి దశలో ఫిజికల్ వివరాలు,ఆన్‌లైన్ డేటా ఒకేలా ఉండేలా చూసుకోవాలని, నివేదికలు పూర్తిగా సరైనవిగా, స్పష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు,తాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కలిపి రూ.2820 చెల్లింపును స్పష్టంగా చూపించేలా చార్ట్‌ను రూపొందించి ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించాల్సిందిగా అధికారులకు సూచించారు ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు, ప్రాసెస్ చేసిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు.అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి,పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చెక్ పోస్టుల వద్ద వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా విధుల్లో హాజరవ్వాలని ఆదేశించారు.తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గతంలో పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ముందుగానే అదనపు కలెక్టర్లకు తెలియజేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను లక్ష్యానుసారం సాఫీగా కొనసాగించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు,కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు,కేంద్రం నిర్వాహకులు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి వరి గింజను కొంటాం

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైన చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, హరీష్ కుమార్, గొల్ల కృష్ణయ్య, వినతమ్మ రామకృష్ణారెడ్డి, అంజి రెడ్డి, రామకృష్ణ, టైసన్ రఘు, రాఘవేందర్, గోవర్ధన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ విద్యార్థులకు హాల్ టికెట్స్ విడుదల

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల ఏప్రిల్ 20వ తేదీ నుండి ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతాయి.ప్రవేశం పొందిన విద్యార్థులు హాల్ టికెట్లు అధ్యయన కేంద్రము పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ దామరగిద్ద నుండి కోఆర్డినేటర్ అశోక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఏ శంభు లింగం లను సంప్రదించి హాల్ టికెట్లు తీసుకొని వెళ్ళాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి ఎస్ ఎస్ సి పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.కావున విద్యార్థులు అధ్యయన కేంద్రం నుండి హాల్ టికెట్లు తీసుకొని వెళ్లగలరు.

## పెద రథోత్సవానికి బందోబస్తు : సీఐ విష్ణువర్ధన్ రెడ్డి



**చారకొండ, మేజర్‌న్యూస్:** సిరసనగండ్లలో జరుగుతున్న సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా బుధవారం రాత్రి జరిగే పెద్దరథం (బ్రహ్మోత్సవం) ఏర్పాట్లకు బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శంషోద్దీన్ ఏప్పాటు చేసిన సమావేశంలో సీఐ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 359 మంది పోలీస్ బందోబసు తో ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. బందోబస్తులో ముగ్గురు సీఐలు, 16 మంది ఎస్ఐలు, 40 మంది ఏఎస్ఐలు, 300 మంది పోలీసులు, హోంగార్డులు పాల్గొంటారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటు చేసిన 36 సీసీ కెమరాలను చారకొండ పోలీస్ స్టేషన్ కు అనుసందానం చేసినట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో పోలీసులకు భకులు సహకరించాలని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.

## పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జాంపల్లి, మన్నపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులను ఎస్ఏ 2 పరీక్షలకు సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగింది.విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేటట్లు చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం వంట చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది.

## 11వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తాం. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని11వ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తో కలిసి 11వ వార్డును పరిశీలించారు, సిసి, డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాండురంగా రెడ్డి, బొమ్మ ఆంజనేయులు, పుస్తకాల రాహుల్, జేఏసి చైర్మన్ సదానందం గౌడు, విజయ్ కుమార్ రెడ్డి, మూర్తి , శేఖర్ రెడ్డి, ఉన్నారు.

## శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు లోని కొత్తపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లిలో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు (బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారులు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఆలయానికి, రథానికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ.వో తెలిపారు. జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతానికి ఇద్దరు వచ్చి విధుల్లో చేరారని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు. గతేడాది మాదిరిగానే ఈ సారి ఆలయంలో 8 సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెలపగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ పరంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించామని, అలాగే 8 బ్లాకుల్లో రెండింటి లో స్లాబ్ వేయించామని, ట్రైల్స్, ఆన్ ఆఫ్ ట్యాప్ క్లిప్పు లను ఫిట్ చేయాల్సి ఉందని మిషన్ భగీరథ ఈఈ రంగారావు తెలిపారు. రెండు పవర్ బోర్లకు మోటార్లు బిగించాల్సి ఉందన్నారు. శానిటేషన్ పరంగా దాదాపు 300 మంది కార్మికులతో పారిశుద్ధ్య సేవలు చేస్తామని, మూడు. సిఫ్టులలో వంద మంది చొప్పున కార్మికుల సేవలు అందుబాటులో ఉంటాయని డీఎల్ పీ వో సుధాకర్ రెడ్డి తెలిపారు. జాతర నాలుగు రోజులు తిమ్మారెడ్డి పల్లి లో సెల్ ఫోన్ లు కలవవు అని, తమకు వాకీ టాకీ లు ఇవ్వాలని డీ ఎల్ పి వో సుధాకర్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను కోరారు. జాతరలో ఒక డాక్టర్, సూపర్ వైజర్ , ఏ ఎన్ ఎం, ఆశాలతో మూడు సిఫ్టులలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని ఇంచార్జ్ డీ ఎం అండ్ హెచ్ ఓ శైలజ తెలిపారు. జాతరలో బారీ కేడ్లు ఏర్పాటు చేస్తామని పి అర్ అధికారి విలోక్ చెప్పారు. అగ్నిమాపక శాఖ పరంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఫైర్ అధికారి చెప్పారు. జాతరకు వచ్చే భక్తుల కోసం కోస్గి డిపో నుంచి 8 బస్సులు నడిపిస్తామని, మహబూబ్ నగర్ డిపో నుంచి అదనంగా మరికొన్ని బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డి ఎం లావణ్య తెలిపారు. జాతరలో భక్తుల కోసం దుస్తులు మార్చుకునే షెడ్లను ఏర్పాటు చేయడంతో మొబైల్ టాయిలెట్ ను అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యుత్ శాఖ పరంగా అవసరమైన విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగనట్లు మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ ను ఉంచుతామని విద్యుత్తు శాఖ అధికారి తెలిపారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జాతరలో దొంగతనాలు, ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డిఎస్పి నల్లపు లింగయ్య, సీ ఐ సైదులు, తహాసిల్దార్ జయరాములు, ఎంపీడీఓ కృష్ణా రావు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణమ్మ సమక్షంలో బిజెపిలో చేరికలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ వ ం ం డ ల ం ఇబ్రహీం పట్నం గ్రామ మాజీ సర్పంచ్ పాపిరెడ్డి తో పాటు మండల కేంద్రానికి చెందిన పలువురు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్. మండల అధ్యక్షుడు వేణుగోపాల్.జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మవద్దు

### - పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పిఎసిఎస్ సంఘం మరియు మహిళా సమైక్య విభాగం వరి కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి కాబట్టి రైతులు తమ వడ్లను ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో మాత్రమే రైతులు అమ్ముకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఒక క్వింటాలు ఏ గ్రేడ్ వడ్లకు 2320 రూపాయలు బి గ్రేడ్ వడ్లకు 2300 రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వ%శీ% చెల్లిస్తుంది అన్నారు, అదే విధంగా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనాస్ వస్తుంది అన్నారు వరి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్న ఆయా శాఖ అధికార దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతులు తమ వడ్లను దళారులకు అమ్ముకొని మోసపోవద్దని మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ మురారి, భాస్కర్, ఆయా శాఖ సిబ్బంది తిరుమలేష్ మైపాల్, రైతులు మహిపాల్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షులు : కుంభం శివ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సజనా పూర్ గ్రామంలో నాభిశిలా బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమాలు మూడు రోజులపాటు కొనసాగాయి. బుధవారం ఆఖరిరోజు ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ అధ్యక్షులు పుట్టి ఈదప్ప కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కె బాల్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇంగ్లీష్ లెక్చరర్ గా ఎంపికైన ఎస్ రంజిత్ కుమార్ ను అభినందించిన డి.గౌరీ శంకర్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో మా పాఠశాల సహచర ఉపాధ్యాయులు ఎస్ రంజిత్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందము,మరియు విద్యార్థులచే గౌరవ సత్కారములు స్వీకరించి ఎల్పిసి తీసుకొని వెళ్లడం జరిగింది ఉపాధ్యాయుని నుండి లెక్చరర్ గా ఎదిగిన మా మంచి మిత్రులు మాకు అన్ని విధాలుగా సహకరించి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి అన్ని విషయాలలో తన సహాయ సహకారాలను అందించిన రంజిత్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పేద విద్యార్థికి పై చదువుల కొరకు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన వంగూరు తేజస్విని తండ్రి వంగూరు తిరుపతయ్య వృత్తి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఇంటర్మీడియట్ లో తేజస్విని ఎంపీసీ గ్రూప్ తీసుకుని 921 మార్కులు సాధించి ఆర్థిక ఇబ్బందుల వలన పై చదువులు చదవలేక పోయింది. తేజస్వినికి చదువుకోవాలని ఉంది. కొన్నూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తేజస్విని కి చదివించడానికి బ్యాంకు కోచింగ్ కొరకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. విద్యార్థి తేజస్విని మాట్లాడుతూ నా చదువుల కొరకు బ్యాంకు కోచింగ్ ఫీజు నేను అడగకుండానే నా గురించి తెలుసుకొని ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. తప్పకుండా నేను ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సాధించుకుంటానని తెలిపింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జయంతి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, మహేష్ యాదవ్, కురుమన్న, పెంటయ్య, మొగిలన్న, నరసింహ, ఆశన్న, వెంకటన్న, భాస్కర్, కృష్ణ, కొండన్న, గుడిబండ రాములు, నాయిని రాములు, శాలిమియా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు



**లింగాల మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త త్రికరణశుద్ధిగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు అన్నారు. బుధవారం లింగాలలో బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిజెపి మరింత బలోపేతం చేసింది ఎందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. బిజెపితోనే సుపరిపాలన సాధ్యమని అందుకే బిజెపిని ముచ్చటగా మూడోసారి దేశ ప్రజలు గెలిపించాలని అన్నారు. ప్రజా క్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన పథకాలను ప్రజల చెంతకు చేర్చి బిజెపి పటిష్టతకు పాటుపడాలన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పార్టీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు గువ్వని నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పసునూరి విష్ణు చారి, కిషోర్, హేమంత్, వెంకటయ్య, చంద్రమోహన్, లింగస్వామి, శివ, మహేష్, రామరాజు, వినయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలుకు సన్నబియ్యం

### - 17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నిరుపేద ప్రజలు కడుపునిండా భోజనం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టిందని 17 వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డు రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులతో కలిసి షేక్ ఎజాస్ ప్రారంభించారు. ఎజాస్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు, కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్క రికి ప్రభుత్వ పథకాలు అందుతాయని షేక్ ఏజాస్ పేర్కొన్నారు, ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎజాస్ కోరారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ -1 వాలంటీర్స్ గండి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ఆ ప్రాంతమంతా శుభ్రం చేశారు ఈవో రామేశ్వర్ శర్మ నాగేష్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ యువ రూపా లక్ష్మి పోతురాజు శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

### - పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ, ఏఐటియుసిరాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాగర్ కర్నూలు జిల్లా 2వ మహాసభలో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఎఐటియుసి భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి,వెంకటస్వామి, చిన్నపాగ శ్రీనివాసులు, దేశముని లింగం, సిద్దేశి విజయ్, మైబు, డొక్క లక్ష్మయ్య, గార్ల సత్యం,డి,శ్రీను, నూనె కురుమయ్య, లక్ష్మయ్య, బాల పిరు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో లాక్రోస్ క్రీడకు ప్రాముఖ్యత : జితేందర్ రెడ్డి

### - తెలంగాణలో లాక్రోస్ క్రీడను అభివృద్ధిపరుస్తామని రాష్ట్ర ఒలంపిక్ సంఘం అధ్యక్షులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏ.పి .జితేందర్ రెడ్డి తెలిపారు. వచ్చే 2028లో లాస్ ఏంజిల్స్ లో నిర్వహిస్తున్న ఒలంపిక్స్ క్రీడలలో లాక్రోస్ గేమ్ ను కొత్తగా చేర్చుతున్నారని ఆయన చెప్పారు. బుదవారం నాడు మహబూబునగర్ లోని జితేందర్ రెడ్డి నివాసంలో లాక్రోస్ క్రీడాకారులు రాష్ట్ర సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డిని క్రీడాకారులు సన్మానించి గౌరవించారు. రాష్టంలో క్రీడల అభివృద్ధి ఈ బడ్జెట్ లో ఎన్నడూ లేని విధంగా 465 కోట్లు కేటాయిచినట్లు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ బడ్జెట్ తో రాష్ట్రంలోని మరుగున పడిన క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తామన్నారు. యువత మదక ద్రవ్యాలవైపు మరలకుండా ఏదో ఓ క్రీడలో పాలుపంచు కోవాలని సూచించారు. లాక్రోస్ క్రీడను రాష్ట్రంలో అభివృద్ధి పరిచి గుర్తింపును తీసుకొస్తామని తెలిపారు. రాష్ట్ర లాక్రోస్ సంఘం రాష్ట్ర ఒలంపిక్ సంఘంలో గుర్తిపు పొందాలని జిథేందర్ రెడ్డి సూచించారు. గచ్చిబౌలి స్టేడియంలో లాక్రోస్ ఆట ప్రాక్టీస్ కోసం మైదానాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. లాక్రోస్ క్రీడ అభివృద్ధి చెందిన అమెరికా...కెనడా లాంటి దేశాల్లో ముఖ్య క్రీడగా ఉందని ఇండియాలో ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తుందని లాక్రోస్ ఇండియా టీం కెప్టెన్ అనుదీప్ రెడ్డి చెప్పారు. త్వరలోనే ఆగ్రాలో లాక్రోస్ క్రీడ నేషనల్స్ ను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రీడ పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకారమంలో తెలంగాణ లాక్రోస్ అకాడమీ అధ్యక్షులు భానుచందర్ ప్రధాన కార్యదర్శి శేఖర్.. కోచ్... క్రీడకారులు పాల్గొన్నారు.

## వెంటనే నూతన రేషన్ కార్డు లు మంజూరు చేయాలి : జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడానికి స్వాగతిస్తూనమని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఇచ్చే సబ్సిడీ వాటాను కూడా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత ఎమ్మార్వో గారికి తెలియజేయడం జరిగింది. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో కానీ, ప్రస్తుత ప్రభుత్వం పదహారు నెలల కాలంలో ఎవరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఈనాటి ప్రభుత్వం ప్రజా పాలన అని కార్యక్రమం ఏర్పాటు చేసి దరఖాస్తులను కూడా తీసుకున్నది అయినప్పటికీ ఇప్పటికీ కొత్త రేషన్ కార్డ్ లు ఇవ్వలేదు. భారతీయ జనతా పార్టీ తరపున పేదలకు అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం, రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ విషయంలో కూడా ఇప్పుడు అప్పుడు అనికాలయాపన చేస్తా ఉంది. కాలయాపన చేయకుండా గృహ వసతిలేని పేదలకువెంటనే నూతన గృహాలను మంజూరు చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులను దారి మళ్ళించకుండా ఆవాస్ యోజనకే వాడుకోవాలి ప్రజలకుగృహ వసతి కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలకు రేషన్ కార్డు మరియు గృహవసతి కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీగా ఉద్యమం చేస్తామని ప్రజలకు అండగా నిలుస్తామని తెలియపరుస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్ వెంట బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఒగ్గు పరశురాం, మండల కిసాన్మోర్చా అధ్యక్షుడు ఎక్కే జమ్ములు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

**- రూ.1.35 లక్షలతో సజనాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్**

**- డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో రాజ్ కుమార్ రెడ్డికి దారి పొడువున ఘన స్వాగతం**





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం సజనాపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. అదే విధంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ముందు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభాన్ని బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులంతా కలిసి ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం చేపట్టారని, ధ్వజస్తంభ నిర్మాణానికి సహకరించాలని తమను కోరిన వెంటనే రూ.1.35 లక్షలతో ధ్వజస్తంభ నిర్మాణాన్ని చేపట్టి దేవాలయ నిర్వాహకులకు అందజేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి తమను ఆహ్వానించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలంతా ఆధ్యాత్మికను పెంపొందించుకోవాలని కోరారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరైన రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, గ్రామస్థులు శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు సి.మాణిక్యప్ప, కనకప్ప, నర్సప్ప, వెంకటేష్, షరీఫ్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, వై.సంతోష్, అశోక్, ఎం.సంతోష్, నందుకుమార్, చామకూర నగేష్, ప్రవీణ్, విజయ్, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. మాణికేశ్వరి మాత ఆలయంలో పూజలు : సజానపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాణికేశ్వరి మాత ఆలయానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి రూ.50 వేలను విరాళంగా ఇచ్చారు. నిర్మాణంలో ఉన్న దేవాలయంలో బుధవారం రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయాన్ని సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు ఆనంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12 న హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలి

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 12 న చైత్ర పౌర్ణమిన హనుమాన్ విజయోత్సవ దినోత్సవము సందర్భంగా శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం నుండి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ రవితేజ స్కూల్ వెనకాల గల పురాతన దేవాలయం శ్రీ పబ్బ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఏప్రిల్ 12వ తేదీన సాయంత్రం ఐదు గంటల నుండి హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర ప్రారంభమవుతుందని విశ్వహిందూ పరిషత్ మరియు నాగర్‌కర్నూల్ గణేష్ మంటపాల యువకమండలిసభ్యులు తెలియజేశారు. పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర హౌసింగ్ బోర్డ్ నుండి రాంనగర్ కాలనీ మీదుగా ఈదమ్మ గుడి, బొడ్రాయి నుండి ప్రధాన రహదారి వెంబడి సాగనున్నది అని నిర్వాహకులు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ హైందవ బంధువులు మరియు అన్ని వ్యాపార సిండికేట్లు, అన్ని కుల సంఘాలు అందరూ పాల్గొని ఈ హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరడం జరిగింది.

## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందించిన పాపయ్యగారి కృష్ణారెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మున్సిపల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణ వాస్తవ్యులు కీ.శే పాపయ్యగారి కొండారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంభ సభ్యుల భారతమ్మ కుమారులు , సునీత కృష్ణారెడ్డి దంపతులు , నరేంధర్ రెడ్డి , రాఘవేందర్ రెడ్డి 2,51,116/- ( రెండు లక్షల యాభై ఒక్కవేయ్యి నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు అధ్యక్షులు ధూపం నాగరాజు , సభ్యులు బలిజ లింగేశ్వర్ , విశ్వనాథం గంగాధర్ , వేముల సుధాకర్ రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , భాస్కర్ రెడ్డి , రవి రెడ్డి , ఎల్లారెడ్డి , పెంటయ్య , భాస్కర్ , రఘునాథ్ రెడ్డి, వేముల సంతోష్ , భీమ కిషోర్ లు పాల్గొని వారి కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు.

## విద్యార్థులు ఉపాధ్యాయిలైన అయిన వేళ



**మద్దూరు మేజర్ న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు డిఈఓగా ఎండి ఫర్హాన్ ఎంఈఓ గాఎండి సైఫుద్దీన్ హెడ్మాస్టర్ పబీహ బేగం ఉపాధ్యాయులు తాహిరిన్ బేగం అమ్రిన్ బేగం హుమేర బేగం మదిహ బేగం ఎండి జుహాన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ సమ్రిన్ బేగం ఉపాధ్యాయురాలు షహనా బేగం అస్మా బేగం ఫరీన్ బేగం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గట్రెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా దేవాలయాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి ,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, బుగ్గప్ప, వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి,అయ్యర్ పల్లి రాంరెడ్డి, హన్మంతు, తిమ్మారెడ్డి, వెంకటేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలి

**- ఎంపి.డికె.అరుణ - అట్టహాసంగా సత్య యాదవ్ పదవి బాధ్యతల స్వీకారం**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వం పాలకులు మారారు కానీ పాలన మారలేదని ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫాల్యాలను ఎండగట్టి ఏ ఎన్నిక అయినా బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పాలమూరు ఎంపి. డికె.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, నాగు రావు నామాజీ పిలుపు నిచ్చారు.బుధవారం నారాయణపేటలో జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు సత్య యాదవ్ పదవి బాధ్యతల స్వీకరణ ఉత్సవం అట్టహాసంగా జరిగింది.సత్య యాదవ్ ను కార్యకర్తలు అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపి డికె.అరుణ,నాగురావు నామాజీ దిశానిర్దేశం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల గారడితో 6 అబద్దాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు రుణ మాఫి పూర్తి కాలేదు,ఏడాది అయినా రైతు బరోసా పూర్తిగా లేదని,మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు.అలాగే గృహజ్యోతితో మహిళలను మోసం చేశారని,వృద్దులకు చేయూత అందించలేదని, యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందనివిమర్శించారు.ఆ న్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ అన్నారు.బి ఆర్ ఎస్,కాంగ్రెస్ దోచుకోవడం లో రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బి ఆర్ ఎస్ కే.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ ఆర్ ట్యాక్స్ చెల్లిస్తున్నదనివిమర్శించారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని.రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని ఆడబిడ్డలు ఆక్రందనలు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్ నినాదంతో చేపట్టిన సంక్షేమ పథకాలను,వక్ఫ్ బోర్డు రద్దీతో ముస్లింలకు ఏమి నష్టం లేదన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని బిజెపి గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. సంస్థగతంగా పార్టీని మరింత పటిష్టం చేయాలని కోరారు.బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు మాట్లాడుతు తనకు గత 5 ఏళ్లుగా నాయకులు,కార్యకర్తలు ఎంతో సహకారం అందించారని అందరి సహకారంతో జిల్లాలో పార్టీని బలోపేతం చేశానని అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో గణనీయమైన ఓట్లు సాధించామని అన్నారు.తనకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ నూతన అధ్యక్షుడు సత్య యాదవ్ కు పూర్తి సహకారం అందించి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండు రెడ్డి,బి.కొండయ్య మాట్లాడుతు అందరి సహకారంతో పార్టీని పటిష్టం చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సత్య యాదవ్ ను కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,మండల పదాది కారులు,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

**నమ్మకాన్ని వమ్ము చేయను ..** తనపై నమ్మకం ఉంచి పార్టీ అధిష్టానం బిజెపి జిల్లా అధ్యక్షుడు చేసిన పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని జిల్లాలో పటిష్టం చేస్తానని పదవి బాధ్యతలు చేపట్టిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.కార్యకర్తల కష్టాన్ని తన కష్టంగా భావిస్తానని అన్నారు.పార్టీ పెద్దలు,కార్యకర్తల సలహాలు పాటించి రానున్న ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతామని అన్నారు.తమకు ఇప్పుడు ఎంపి రూపంలో పవర్ ఉందని తమ చిరకాల స్వప్నం అయిన బిజెపి ఎమ్మెల్యేలను జిల్లాలో చూడాలని ఉందని ఆకల సాకారం చేసుకుంటామని అన్నారు. - ***నూతన అధ్యక్షుడు సత్య యాదవ్***

## వరి ధాన్యంలో నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలి

**- జాయింట్ కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించా ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం వెల్టూర్లో ఉన్న ఏఎంసి ధాన్యం గోడౌన్ సందర్శించి పరిశీలించారు. ధాన్యం స్టోర్ చేయడానికి కావాల్సిన పరిస్థితులపై ఆరా తీశారు. సివిల్ సప్లై డిఎం జగన్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యు ఐ) వ్యవస్థాపక దినోత్సవం



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు బుధవారా0 అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.54 వ సంవత్సరం పూర్తి చేసుకుని 55 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎన్ ఎస్ యు ఐ లో పెద్దపెద్ద వాళు పని చేసి నేడు ఎమ్మెల్యేలు మంత్రులు పిసిసి అధ్యక్షులు చేసిన ఘనత ఎన్ ఎస్ యు ఐ కే ఉందని విద్యార్థుల పక్షాన ఉంటూ ఎప్పటికప్పుడు విద్యార్థులకు తోడు ఉండేది ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్. వర్కింగ్ అధ్యక్షులు కాట్రావత్ వినోద్. ప్రధాన కార్యదర్శి సోహెల్ అచ్చంపేట మండల అధ్యక్షులు అంజి యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. మాజీ ఎంపీపీ రామనాథం. రాష్ట్ర యువజన కాంగ్రెస్ లీడర్స్ చైర్మన్ చత్రు నాయక్. బీసీ సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కాశన్న యాదవ్. అచ్చంపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘురాం. ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ . యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లు అనిల్, దశరథం,అచ్చంపేట మండలం అధ్యక్షులు బలరాం, మహేష్ యాదవ్, దేవుల, వెంకట్, రామ్ నాయక్, జగదీశ్వర్ లాలు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో ఘనంగా పోషణ పక్షోత్సవాలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం అంగన్వాడి సెంటర్ 2 లో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీల సమావేశంలో ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొని, సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ఆరోగ్యంపై 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణీల్లో ఖచ్చితమైన బరువు, పెరుగుదల గురించి రెండు సంవత్సరాల లోపు వయసుగల పిల్లల సంరక్షణలపై ఆరోగ్య సలహాలు, సూచనలు మరియు పోషకాహార జాగ్రత్తలు పాటించాలని ఆమె వివరించారు. గర్భిణీలు, బాలింతలు లబ్ధిదారులు కూడా పోషణ ట్రాకర్ బెనిఫిస్సరి, మాడ్యూల్ ను గురించి పరిచయం చేస్తూ వివరించడం జరిగింది. అనంతరం పోషణ పక్షం కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు. పోషణ ప్రతిజ్ఞ, హ్యాండ్ వాషింగ్ చేయడం జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల బరువులు ఎత్తులు తూచడమైనది అన్ని మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అజుబా మేరీ, అంగన్వాడి టీచర్స్ వరలక్ష్మి, పార్వతి, అనంతమ్మ, లక్ష్మి గర్భిణీ స్త్రీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి : ఎస్సై బి. నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్** ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని స్థానిక ఎస్సై బి. నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, ఏవో సందీప్ కుమార్ రెడ్డిలు లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కె ఎల్ ఆర్ గార్డెన్స్ లో సి ఎల్ ఆర్ విద్యాసంస్థ మాజీ డైరెక్టర్ ఉంద్యాల నరేందర్ రెడ్డి స్మారకార్థం నిర్వహించిన మండల స్థాయి బ్యాట్మెంటల్ పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియుప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వాహకులు రాజ మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వి. రాజ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుఖ జీవన్ రెడ్డి, సి మురళీధర్ రెడ్డి, సుందర్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, ఏం అశోక్, శ్రీధర్ రెడ్డి, బి సత్యనారాయణ, ప్రణవ్ కుమార్ రెడ్డి, వేముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇళ్లు పరిశీలన : ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఇందిరమ్మ మోడల్ ఇళ్లు నిర్మాణాన్ని బుధవారం ఎంపీడీవో ఇసాక్ హుసేన్ పరిశీలంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇళ్లును నాణ్యతతో త్వరతగతిన నిర్మించాలని అన్నారు. మండలంలోని గోకారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం ప్రకారంగా నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణాలపై ఎమైనా సందేహాలుంటే హసింగ్ డీఈని సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ సినియర్ నాయకులు జేసీబీ వెంకటయ్యగౌడ్, గుండె శివగౌడ్, తిరుమలేష్ శ్రీనివాసులు, రామకృష్ణ, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## శిరసనగండ్లలో కొనసాగుతున్న రాములోరి బ్రహ్మోత్సవాలు



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని సిరసనగండ్ల సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ చైర్మన్ దేరం రావ శర్మ, ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున పల్లకిలో గరుడసేవా వాహనంలో ఆలయ అర్చకులు స్వామివారి ఉత్సవ మూర్తులను పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి పంచామృత అభిషేకం, తులసినామర్చన, వేద పారాయణం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి, ముక్కిడి పోచమ్మతల్లి, పరుశరాముడు, శివదత్తాత్రేయ, గుట్ట దిగువన కొలువైన మైనమ్మతల్లిని భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ పూజారులు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 6 వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు (హనుమాన్ నగర్) లో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సి సి రోడ్డు నిర్మాణ పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెల రామకృష్ణ, ఆంజనేయులు, చక్రం, కుంభం కుమారా, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# ప్రకృతి సోయగాల నిలయం సలేశ్వరం క్షేత్రం

### - చైత్ర పౌర్ణమి సందర్భంగా ఈ నెల 11 నుంచి 13 వరకు బ్రహ్మోత్సవాలు





**లింగాల,మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి సోయగాల మధ్య వెలసిన క్షేత్రం సలేశ్వరం. నింగి నుండి నేలకు జాలువారే సెలయేరు ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇక్కడి నీరు మండువేసవిలోనూ చల్లగా ఉంటూ తాకితే ఎంతో హాయిని ఆనందాన్ని కలిగిస్తుంది. చెంచులకు వేసవి విడిదిగా ఉండే ఈ ప్రాంతం సర్వేశ్వరంగా గతంలో ప్రసిద్ధి చెందింది. కాలక్రమేణా ఈ క్షేత్రమే శైలేశ్వరంగాను, సలేశ్వరంగాను పిలవబడుతుంది. శైలమంటే కొండ అని,కొండలో ఈశ్వరుడు ఉన్నందున శైలేశ్వరం అని అదేవిధంగా సెల అంటే జలపాతం (కొండవాగు) అని పిలువబడుతొంది. ఈ ప్రదేశంలో ఈశ్వరుడు ఉన్నందున సలేశ్వరం అని పిలువబడుతున్నట్లు తెలుస్తోంది. నీరు పారే పైభాగాన్ని పుష్కర తీర్థమని మిగతా ప్రాంతాన్ని సర్వేశ్వర తీర్థంగా చెబుతుంటారు. ఈ తీర్థానికి పడమర వైపు 10 అడుగుల ఎత్తులో గుహాలయమే శనీశ్వరాలయం. ఇక్కడున్న గర్భాలయ ముఖ మండపాలకు మధ్యగల గోడను చరిత్రకారులు పరిశీలించి క్రీ.శ. 6– 7శతాబ్దాలకు చెందినదిగా భావిస్తున్నారు. ఆలయం కుడి వైపున మూడు అడుగుల వీరభద్ర విగ్రహం ఉంది. లింగాల మండలంలోని అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలో గల నల్లమల అడవుల్లోని లోయల మధ్య ప్రకృతిసోయగాల నడుమ చూడముచ్చటగా ఉన్న సలేశ్వరం క్షేత్రంలో ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమి రోజున ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. అభయరణ్యంలో వణ్యప్రాణులకు ప్రాణహాని కలుగకుండా, అటవీకి నష్టం వాటిల్లకుండా అటవీశాఖ అధికారులు పలు ఆంక్షలు విధిస్తూ కేవలం ఈ నెల 11,12,13 తేదిలలో మూడు రోజులపాటు మాత్రమే ఉత్సాహాలకు అనుమతి ఇచ్చారు. ఇక్కడ వెలిసిన లింగమయ్య స్వామిని పూజించడానికి వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారు. ఈ క్షేత్రం శ్రీశైలానికి 28 కి.మీ దూరంలో ఉంది. దట్టమైన అడవుల్లో ఉన్న సలేశ్వరం క్షేత్రానికి ఇప్పటివరకు రోడ్డు నిర్మించలేదు. సలేశ్వర క్షేత్రానికి వెళ్లేందుకు రెండు మార్గాలు ఉన్నాయి. లింగాల మండల కేంద్రం నుండి అప్పాయి పల్లి మీదుగా గిరిజగుండాల వరకు ప్రవేట్ వాహనాలను ఆశ్రయిస్తారు. అటునుండి సలేశ్వరం క్షేత్రానికి సుమారు 8 కిలోమీటర్లు దట్టమైన నల్లమల అడవిలో రాళ్లు రప్పలు పొదల మధ్య నడవాల్సి ఉంటుంది. పూర్తిగా కాలీ బాటనే ఉండడం విశేషం. మరో దారి హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిలో ఫరహాబాద్ గేట్ నుండి లోపలికి వెళ్లేందుకు మార్గం ఉంది. రాంపూర్ నుండి వాహనాలు కొద్దిదూరం వెళ్లి ఆగిపోవాల్సి ఉంటుంది. అక్కడి నుండి లోయలో దిగుతూ సుమారు 5 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది. పూర్తిగా అడవిలో ఉన్నందున ఈ క్షేత్రంలో పూజా కార్యక్రమాన్ని చెంచులే నిర్వహిస్తారు. చెంచులే వాలంటీర్లుగా ఉంటూ వచ్చిన భక్తులకు సహయ సహకారాలు అందిస్తారు. లోయలో 2 కిలోమీటర్ల దిగువన లింగమయ్య స్వామి వెలసి ఉన్నాడు. స్వామికి ఎదురుగా 300 అడుగుల ఎత్తు నుండి జలపాతం దుకుతూ ఉంటుంది. నింగి నుండి నేలకు జాలువారే నీరు గుండంలోకి చేరుతుంది. భక్తులు అక్కడికి వెళ్లి స్నానం చేసి పూజలు చేస్తారు. పగలు సైతం ఈ లోయలో చీకటిగానే ఉంటుంది. అందువల్ల జనరేటర్ ను ఏర్పాటు చేసి ఇక్కడ విద్యుత్ దీపాలను వెలిగిస్తారు. ఐటిడిఏ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఈ లోయ మార్గంలో ఒక్కొక్కరు నడవడానికి మాత్రమే దారి ఉంటుంది. సలేశ్వరానికి వచ్చే భక్తులు దారి పొడవునా నీ దర్శనానికి వస్తున్నాం లింగమయ్య , ఓం నమశ్శివాయ అంటూ నినాదాలు ఇస్తారు. దర్శనం చేసుకున్న తర్వాత తిరిగి వెళ్లేటప్పుడు వెళ్ళొస్తాం లింగమయ్య అంటూ అప్పగింతలు చేస్తారు. మండు వేసవిలో కాలినడకన ఈ క్షేత్రానికి తరలివస్తున్నందున దారి పొడవునా మంచినీటి వసతి కల్పించడంతోపాటు కొన్ని స్వచ్ఛంద సంస్థల వారు అన్నదాన కార్యక్రమాలను చేపడుతారు. లింగాలలో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా విమాన రథోత్సవం దర్శించి భక్తులు సలేశ్వర క్షేత్రానికి అప్పాయి పల్లి మీదుగా బయలుదేరుతారు. వయోలింగ భేదం లేకుండా భక్తులు రాత్రి పగలు కాలినడకన రావడం ఈ క్షేత్రం ప్రత్యేకత. ఎంతో ఎండ వేడిమి ఉన్న తాగడానికి నీరు లేకున్నా ఎంతో ఉత్సాహంగా ప్రజలు ఈ క్షేత్రాన్ని తిలకించి తమ మొక్కులు తీర్చుకుంటారు. సలేశ్వరం మరో అమర్నాథ్ యాత్రగా ప్రాచుర్యం పొందింది.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**గండీడ్ మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమానికి ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం వెన్నచేడ్ గ్రామంలో శ్రీరామ్ రైస్ మిల్లు ప్రారంభించారు. గండీడ్ మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం నూతన భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. వెన్నచేడ్,గండీడ్, కొమిరెడ్డిపల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు, క్వింటాలకు 500 రూపాయల బోనస్ అదనంగా ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసిందని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహారావు,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అనంత లక్ష్మారెడ్డి,పుల్లారెడ్డి,ఆశన్న, బాలయ్య,కుందేటి కిష్టయ్య,ప్రభాకర్ రెడ్డి,చిన్నయ్య,పులిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ ఫీజు నియంత్రణ పాటించాలి

### - ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట చేపట్టాలి - ఎంఈవో అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు ఫీజు నియంత్రణ పాటించాలని ఎంఈఓ అనిల్ గౌడ్ సూచించారు. బుధవారం ఎమ్మార్సీలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూళ్లలో పరిమితికి మించి ఫీజులు వసూలు చేస్తున్నారని తమకు ఫిర్యాదులు అందాయని, వీటిపై ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. చాలావరకు ప్రైవేట్ స్కూల్స్ అనుమతి ఒకచోట తీసుకుని .. మరొక చోట స్కూళ్లను నిర్వహిస్తున్నాయని. అలాంటి వాటిపై చర్యలు తప్పవని అన్నారు. పాఠశాల బోర్డులలో తమ దగ్గర అందుబాటులో లేని వాటిని సైతం చూయించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో సరైన శిక్షణ లేని, సరైన విద్యార్హతలు లేని వారితో బోధన నిర్వహిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో శిక్షణ తీసుకున్న వారితోనే బోధన చేపట్టాలని సూచించారు. స్కూల్ బస్సులకు సైతం సరైన ఫిట్నెస్ లేవని , వాటిపై తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లను పెంచేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా ఆదేశాలు అందాయని, రాబోయే రోజుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజన పథకం లాంటి సదుపాయాలు అందిస్తున్నామని అన్నారు. ఈనెల 23న జరిగే తల్లిదండ్రుల సమావేశం లో విద్యార్థులు వేసవి సెలవుల్లో సైతం మరింత మెరుగ్గా రాణించేలా ఉపాధ్యాయులు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. దీంతోపాటు వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అన్ని సంఘాలు, వర్గాల సహాయం తీసుకొని అడ్మిషన్లు పెంచే దిశగా స్వచ్ఛందంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యఎంఈవో ఝాన్సీ రాణి,



**చారకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యా అందుతుందని ఎంఈవో ఝాన్సీరాణి అన్నారు. బుధవారం మండలంలోని తుర్కలపల్లి, సుకలచింతవాడిక, సారంబండతండా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఈఓఝాన్సీ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందుతుందని ఎంఈవో ఝాన్సీ రాణి అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి, తుర్కలపల్లి హెచ్ఎం మహిపాల్ నాయక్, ఉపాధ్యాయులు కమలాకర్ రావు, రాజేందర్రెడ్డి, యాదగిరి, రామకృష్ణ, పీటీ దాక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరికి రూ.5 లక్షలు మంజూరు

### జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరి నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్ అన్నారు. బుధవారం హైదరబాద్లోని తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సాంక్షన్ లెటర్ ఇవ్వడం జరిగిందని జైపాల్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరి గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు జైపాల్తో పాటు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెండో విడత దళితబంధు నిధులు మంజూరు చేయాలి



**చారకొండ: మేజర్ న్యూస్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులు ఆర్థికంగా ఎదగాలని దళితబంధు పథకం కింద చారకొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని రెండో విడత దళితబంధు లబ్దిదారులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని లబ్దిదారులు ఎంపీడీవో ఇసాక్ హుసేన్ కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ మండలంలో రెండో విడత దళితబంధు పథకానికి ఎన్నికైన 279 మంది లబ్దిదారులకు గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండో విడత దళితబంధు లబ్దిదారులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోగా అనర్హులుగా చూపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో దళితబంధు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన తహసిల్దార్ మల్లారెడ్డి.



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని పాతర్ చేడ్,కుమార్ లింగంపల్లి,నాగిరెడ్డి పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టిన "ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డు కల్గిన లబ్దిదారులందరికీ నాణ్యమైన సన్నబియ్యం అందించాలని లక్ష్యంతో. శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ మల్లారెడ్డి చేతుల మీదగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, పాతర్చెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్, అజయ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ప్రభుత్వ యూనిట్ కాస్ట్ లో నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ప్రభుత్వ యూనిట్ కాస్ట్ లో నిర్మించుకునేలా లబ్దిదారులకు అవగాహన కలిగించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. దేవరకద్ర మండలం మీనుగొనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. మీనుగొనిపల్లి గ్రామంలో మొత్తం ఇందిరమ్మ ఇండ్లు 82 మంజూరు చేయగా, వాటిలో 5 బేస్మెంట్, 14 మార్కింగ్ చేసినట్లు అధికారులు వివరించారు. వాటిలో బేస్మెంట్ కంప్లీట్ అయిన లబ్దిదారులు మాసమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి కలెక్టర్ పరిశీలించారు. బేస్మెంట్ కట్టడానికి ఎంత ఖర్చు వచ్చిందని అడిగారు, 95 వేల రూ..లు ఖర్చు వచ్చిందని చెప్పారు. మీరు ఏం పని చేస్తారు కలెక్టర్ అడుగగా కూలీ పని చేస్తామని ఆమె చెప్పారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిజైన్ ప్రకారం యూనిట్ కాస్ట్ లో తక్కువ ఖర్చుతో అందంగా కట్టుకోవచ్చు అని వివరించారు. మీకు ఇసుక ఎక్కడి వచ్చింది అని కలెక్టర్ అడుగగా పక్కన వాగు నుండి తీసుకున్నామని మాసమ్మ కలెక్టర్ కు తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ఉచిత ఇసుక సరఫరా కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్ ను ఆదేశించారు. రేషన్ షాప్ నుండి సన్న బియ్యం తీసుకున్నారా, సన్న బియ్యం ఎలా ఉంది. అని అడిగి తెలుసుకున్నారు సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేయడం కుటుంబానికి ఆసరాగా ఉంది అని ఆమె కలెక్టర్ కు చెప్పారు. మహిళా సంఘం లో సభ్యులుగా ఉన్నారా అని అడిగారు. అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ ని ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టర్ అడుగగా కొద్దిగా లైటు ఫ్యాను చిన్న రిపేర్లు ఉన్నాయని తెలుపగా సమస్య వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఆశ వర్కర్ ను గ్రామంలో జ్వరాలు,దగ్గు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకుంది కలెక్టర్ పర్యటిస్తున్న సమయంలో అక్కడ నుంచి వస్తున్న స్కూల్ పిల్లలతో భోజనం చేశారా అని భోజనం ఎలా ఉంది గుడ్డు పెట్టారా అని అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,ఎల్.డి.ఎం.భాస్కర్,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,తహశీల్దార్ కృష్ణయ్య,ఎం.పి.డి. ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## భవిష్యత్ కృత్రిమ మేధా దే - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** బుధవారం డా బి. ఆర్. ఆర్. డిగ్రీ కాలేజీ, జడ్చర్ల లో "వాణిజ్యం మరియు నిర్వహణలో కృత్రిమ మేధస్సు పాత్ర: సమస్యలు మరియు అవకాశాలు (ఆర్ ఏ ఐ సి ఎం )" అనే అంశంపై ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సు పీ యూ ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లడుతూ ,జాతీయ సెమినార్ ను నిర్వహించడంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థులు చొరవ గొప్ప విషయం అని,ఎంచుకున్న అంశం ప్రాముఖ్యత మరియు భవిష్యత్తు ఔచిత్యం, వ్యాపారాలు పనిచేసే విధానాన్ని కృత్రిమ మేధస్సు తీవ్రంగా మార్చిందని, వాణిజ్యంలో, ఏఐ వ్యక్తిగతీకరించిన కస్టమర్ అనుభవాలను శక్తివంతం చేస్తుందని, జాబితా నిర్వహణను ఆటోమేట్ చేస్తుందని, సైబర్ భద్రతను బలపరుస్తుందని, మరియు మార్కెటింగ్ వ్యూహాలను ఆప్టిమైజ్ చేస్తుందని ఇది వ్యాపారాలు డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుందని, కస్టమర్ సంతృప్తిని పెంచుతుందని అన్నారు. ఏఐ సామర్థ్యాన్ని పెంచడం, ఖర్చులను తగ్గించడం మరియు నిర్ణయం తీసుకోవడాన్ని మెరుగుపరచడం ద్వారా వాణిజ్యం మరియు నిర్వహణను పునర్నిర్మిస్తోందని, ఏఐ ని ఉపయోగించే వ్యాపారాలు ఆటోమేషన్, డేటా ఆధారిత అంతర్దృష్టులు మరియు మెరుగైన కస్టమర్ నిశ్చితార్థం ద్వారా సమర్థవంతంగా పోటీ ప్రయోజనాన్ని పొందుతాయని, వాణిజ్యం మరియు నిర్వహణలో ఏఐ యొక్క భవిష్యత్తు అభివృద్ధి చెందుతూనే ఉంటుందని, మరిన్ని ఆవిష్కరణలు మరియు అవకాశాలను తెస్తుందని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నిజాం పునాదులను కదలించిన తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచి ప్రజల పక్షాన పోరాటం చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాదే ప్రధాన కార్యదర్శి స్వతంత్ర సమరయోధుడుకామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ రావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు . చంద్ర రాజేశ్వర్ రావు 31వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా లోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం, సామాజిక ప్రగతి కోసం నిరంతరం జరుగుతున్న విప్లవ పోరాటాల్లో చంద్ర వ్యక్తిత్వం గుర్తించబడినదని,8 శతాబ్దాల పైగా తాడిత, పీడిత ప్రజల సేవల్లో ఆయన రాజకీయ జీవితం అజేయమైనదిగా నిరూపితమైనదని వారు అన్నారు. జమీందారి వంశంలో జన్మించిన కృష్ణాజిల్లాలో భూస్వామ్య దొరలకు, జమీందారులకు, జాగీరుదారులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించి రైతాంగంలోనూ. గ్రామీణ పేద ప్రజానీకంలోనూ చైతన్యాన్ని పురికొల్పారన్నారు. దాదాపు 4 దశాబ్దాలకు పైగా చల్లపల్లి జమీందారులకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం సాగించడం ద్వారా 2500 ఎకరాల జమీందారు భూములను భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టారన్నారు. 40వ దశకంలో చంద్ర రాజేశ్వరావూ ధి ఆంధ్ర ప్రాంతమైన హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరికానికి, వెట్టి చాకిరికి, భూస్వామ్య విధానానికి, వ్యతిరేకంగా ఉద్యమమే ఊపిరిగా, పోరాటమే ధ్యేయంగా ఎంచుకొని రైతులను, వ్యవసాయ కార్మికులను సమైక్యం చేసి సాయుధ పోరాటంలో చంద్ర నిర్వహించిన పాత్ర మరువలేమని వారు ఉద్ఘాటించారు.సామాజిక న్యాయం ఆయన చిరకాల వాంఛ అని. దేశ అభ్యుదయం, స్వాతంత్ర పరమార్థం, సామాజిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించేందుకు ప్రజాస్వామ్యం సాధనంగా ఉపయోగపడాలన్నది చంద్ర అభిలాష అన్నారు. జీవితం కడక్షణం వరకు కమ్యూనిస్టుల ఐక్యత కోసం, అసంఖ్యాక భారత జనవాళికి విముక్తికోసం తపించిన చంద్ర జీవితం పోరాటాలకు సిద్ధాంత నిబద్ధతకు పర్యాయపదమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ సిపిఐ జిల్లా సమితి సభ్యులు బిజ్జ శ్రీనివాసులు బండి లక్ష్మీపతి మారేడు శివశంకర్ టీ కిరణ్ కుమార్ జిల్లా నాయకులు పెరు రుమల గోపాల్ జిల్లా సహాయ కార్యదర్శి కేసు మల్ల శివకృష్ణ నాయకులు చినపాక శ్రీనివాసులు బాల పిరు గాదేపరంధా మూలు డి వెంకటస్వామి బండి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన : ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రాజీవ్ యువ వికాసం పథకంపై దరఖాస్తు దారులకు ఎంపీడీవో ఇసాక్హుసేన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో 25 శాతం మహిళలకు, 5 శాతం వికలాంగులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. గత 5 సంవత్సరాల నుండి ప్రభుత్వం ద్వారా ఏలాంటి లబ్ది పొందని కుటుంబాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 21 నుంచి 60 ఏళ్ల వరకు వ్యవసాయ అనుబంధం, 21 నుంచి 55 ఏళ్ల వయస్సు గల వారికి వ్యవసాయేతరా అనుబంధ రంగంలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో రూ.50 వేల వరకు 100 శాతం సబ్సిడీ, రూ. లక్ష నుంచి 2 లక్షల కు 80 శాతం సబ్సిడీ, 20 శాతం బ్యాంకులోను. రూ.2 లక్షల 4 లక్షలకు 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు ద్వారా లోను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి దరకాస్తులు చేసుకోవడానికి ఈనెల 14 వరకు పొడగించడం జరిగిందని ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు కలిగిన వారికి ఆదాయ ధృవ పత్రం అవసరం లేదని కులధృవీకరణ పత్రం, బ్యాంకు బుక్, ఆధార్ కార్డులతో ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని అన్నారు. మండలంలో రాజీవ్ యువ వికాస్ పథకానికి 1,080 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 560 మంది మాత్రమే ఎంపీడీవో కార్యాలయంలో దరకాస్తులు మాత్రమే సమర్పించారి. మిగత వారు కూడా దరఖాస్తులు ఇవ్వాలని ఎంపీడీవో కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీను. పంచాయతీ కార్యదర్శులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాజ్గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జేసీబీ వెంకటయ్యగౌడ్, గుండె శివగౌడ్, రామకృష్ణ కుకుడాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు. ఎంపీడీవో వెంకట్రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వేసవికాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తాంద్ర గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమకూర్చిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అవసరం ఉంటే తప్ప ఎండలో బయటకు రాకూడదని ఎంపీడీవో పేర్కొన్నారు, వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా గొడుగు ధరించాలని, వాటర్ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు, బాటసారులకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో వెంకట్రాములు పంచాయతీ సెక్రెటరీ కి సూచించారు. బుధవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఎంపీడీవో వెంకట్ రాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండలకు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచించారు, నీటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సెక్రెటరీ కి సూచించారు, ఆయన వెంట సిబ్బంది తదితల్లి ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయిలైన అయిన వేళ



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం లో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు డిఈఓగా ఎండి ఫర్హాన్ ఎంఈఓ గాఎండి సైఫుద్దీన్ హెడ్మాస్టర్ పబీహ బేగం ఉపాధ్యాయులు తాహిరిన్ బేగం అమ్రిన్ బేగం హుమేర బేగం మదిహ బేగం ఎండి జుహాన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ సమ్రిన్ బేగం ఉపాధ్యాయురాలు షహనా బేగం అస్మా బేగం ఫరీన్ బేగం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన : కె సత్య యాదవ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేపడుతున్న సందర్భంగా కొండ సత్యయాదవ్ కు మండల పరిధిలోని గట్రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గొల్ల మహేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ సత్య యాదవ్ ఒక బీసీ బిడ్డని నేడు జిల్లా అధ్యక్షులుగా నియమించడం చాలా సంతోషకరమైన పరిణామం అని,భారతీయ జనతా పార్టీ అధిష్టానం ,ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

## స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న ఎంఈఓ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బాగా చదివి మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ శివకుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామ ప్రజలను పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న వారిని అభినందించడం జరిగింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కుచ్చర్కల్ గ్రామంలో చాకలి రామచంద్రయ్య(75) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## 11న ఉద్యోగ మేళ

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), మహబూబ్నగర్ లో టి యస్ కె సి సౌజన్యంతో ఐసిఐసిఐ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తామని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 11 న కళాశాలలో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్టు ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ఉద్యోగమేలకు ఏదైనా డిగ్రీ కలిగివుండి 26 సంవత్సరాల వయోపరిమితి( వయస్సు) ఉన్నవారు మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులుగా పేర్కొన్నారు . ఆసక్తి గల అభ్యర్థులు 11 న ఉదయం 09:30 గంటల లోపు రెస్యూమే మరియు ఆకాడమిక్ సర్టిఫికెట్స్ తో కళాశాలలో హాజరై సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు యు టి ఎస్ కే సి మెంటర్ పి స్వరూప తెలిపారు.పూర్తి వివరాలకు నంబర్లు:9566177753, 6302220289 లకు సంప్రదించాలన్నారు.

## ఒప్పంద అధ్యాపకుల డిమాండ్లు పరిష్కరించండి - పీయూ అధ్యాపకుల అరెస్ట్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బుధవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చలో ఉన్నత విద్య మండలి కార్యక్రమం కు బయలుదేరుతున్న పీ యూ ఒప్పంద అధ్యాపక నాయకులను బుధవారం రూరల్ పోలీస్టేషన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.సాయంత్రం విడుదలచేశారని అధ్యాపకులు తెలిపారు.సంఘనాయకులు స్పందిస్తూ,అరెస్టులతో నిర్బంధించిన తమ న్యాయమైన డిమాండ్ యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాతనే మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్ కి వెళ్లి రిక్రూట్ చేసుకోవాలని అన్నారు.అరెస్టులతో తమ ఆశయాలను అణచివేయ్యాలేరని సంఘం నాయకులు డాక్టర్ భూమయ్య అన్నారు. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ గురుస్వామి ,డాక్టర్ సురేష్ ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. - ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బుధవారం మహబూబ్నగర్ అర్బన్ మండలం లోని దివిటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ను ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ సందర్శించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న సంగ్రహణాత్మక పరీక్ష 2 ( %ూా% 2) ను పరిశీలించారు.పాఠశాలలొ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.అదేవిధంగా వంట నిర్వహించిన ఏజెన్సీ వారికి సూచనలు ఇచ్చారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో ఎఫ్ ఎల్ ఎన్ ,ఎల్ ఐ పి మోదును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్య యాదవ్ ను సన్మానించి న మిత్ర మండలి సభ్యులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ పదవి బాధ్యతల స్వీకరణ చేసిన సందర్భంగా నారాయణపేట స్నేహ మిత్ర మండలి సభ్యులు భారీ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిత్ర మండలి సభ్యులు దేగుల్ మడి మల్లేష్,గుత్తి రమేష్ సత్య యాదవ్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.మిత్రమండలికి తన సహకారం అందిస్తానని సత్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## 17 తేదీన నీట్ మాక్ టెస్ట్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో మెడికల్ కళాశాలలలో ప్రవేశాల కోసం మే 4 వ తేదీ జరిగే నీట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి విజయం సాధించడానికి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు నీట్ మాక్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరాలకు 9133005544 నెంబర్ ను సంప్రదించాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల,మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వెంకటేశ్వర్లు గౌడ్ ఎస్సైగా బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నాగరాజు నాగర్ కర్నూల్ కు బదిలీపై వెళ్లారు. నాగర్ కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు నూతనంగా లింగాల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫిరంగి బుధవారం సందర్శించి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్య దర్శులు యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం గురించి తగు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఏమైనా ఇబ్బందులు కలిగితే నేరుగా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మచారి ఎంపిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కర్ని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఈఓ గా సుస్మిత, హెచ్ఎం గా భాగ్యలక్ష్మీ ఉపాధ్యాయులుగా అనుశ్రీ, అఖిల, లహరి, సునంద, మీనాక్షి, సౌజన్య, లక్ష్మమ్మ, శివకార్తీక్, నితిన్, భానుప్రసాద్, అర్జున్, రిషిత్, సందీప్ పిఈటి గా శివలీల, అభిషేక్ తమ విధులు నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమేష్ గాయత్రి,చైర్మన్ పద్మమ్మ,ఉపాధ్యాయులు మారుతి,డి.వెంకటేష్,రమ్య,ప్రతిభ ,కల్పన,తిరుమల ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ గోడ పత్రిక విడుదల చేసిన పేట తొలి ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రములోని పార్టీ కార్యాలయం నందు బుదవారం రోజు పార్టి ముఖ్యానాయకులతో కార్యకర్తలతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నారాయణపేట తొలి శాసనసభ్యులు యస్. రాజేందర్ రెడ్డి గోడ పత్రికలు విడుదల చేశారు . ఈ నెల 27వ న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ బహిరంగ సభకు గులాబీదళం అధిక సంఖ్యలో కదలాలని వారు కోరారు.

## బిజెపి ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని రకాల వస్తువులపై ధరలు విపరీతంగా పెంచిందని, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అంతర్జాతీయంగా కృడాయిల్ ధరలు తగ్గడంతో వినియోగదారులు లాభపడేలా చేయాలి గాని వంటగ్యాస్ ధరలు పెంచడం వల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైన పెద్ద భారం పడుతుందన్నారు, కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ రాష్ట్రంలో వినియోగదారులపై ప్రతి సంవత్సర%శీ% 400 కోట్ల భారం మోపిందని అన్నారు. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు, చిలుక బాల్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మార్చాల ఎక్స్ ఎంపిటిసి కడల సంతోషి మల్లేష్, కల్వకుర్తి పార్టీ జనరల్ సెక్రటరీ డొక్కు లింగమయ్య, నాయకులు కే. శ్రీను, జంగయ్య, లింగం తదితరులు ఉన్నారు.

## పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించాలి



**నాగర్ కర్నూల్(ఉప్పునుంతల) మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నాడు పెంచిన వంట గ్యాస్ రూ 50, పెట్రోల్ డీజిల్ ఎక్సైజ్ సుంకం రూపాయలు 2 పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫ్ల కార్డులతో పోచమ్మ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై వంట గ్యాస్ ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ పై రూపాయలు 50 పెంపు సామాన్యుల నెత్తిన భారాలు మోపడమే అన్నారు. పేదలపై అధిక ధరల భారాన్ని మోపి కార్పొరేట్ కంపెనీల కు లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా బిజెపి మోడీ సర్కార్ పనిచేస్తుందని విమర్శించారు. నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించకపోగా ప్రభుత్వమే వంటగ్యాస్ ధరలు పెంచడం దారుణం అన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గినట్టు అనేక రిపోర్టులు చెబుతుంటే మనదేశంలో పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచడం కంపెనీలకు ప్రభుత్వ ఖజానాలు ఆ నింపుకోవడానికి తప్ప మరొకటి కాదని విమర్శించారు. వాటి ధరలు పెరగడం అంటే వ్యవసాయ అనుబంధ ఆహార వస్తువుల ధరలు పెరగడానికి దారితీస్తుందని తెలిపారు. గ్రామీణ పేదలు చేసే పనులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ వస్తుంటే పట్టించుకోని సర్కార్ ధరలను పెంచి వారిని మరింత పేదలుగా మార్చుతున్నదని విమర్శించారు. తక్షణమే పెంచిన వంటగ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సి. అరుణ, జ్యోతి, లక్ష్మమ్మ, రాధా, అలివేల తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని అంబేద్కర్ కూడలిలో ధర్నా

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ. నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఏం బాల నరసింహ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈనెల 8న గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరలను ఉన్నట్టుండి 50 రూపాయలు పెంచి వెంటనే అమల్లోకి




తెచ్చింది దీనివలన దేశంలోని 35 కోట్ల గృహ వినియోగదారులైన పేద , సామాన్య , మధ్యతరగతి ప్రజలకు పెనుబారం మోపింది. దీనివలన పట్టణాలలో ఒక్క సిలిండర్ ధర 855 నుంచి 905 పెరిగింది గ్రామాలలో ఒక సిలిండర్ ధర 930 నుంచి 980 పెరిగిందని అన్నారు. అదేవిధంగా పెట్రోలు డీజిల్ ధరలపై రెండు శాతం ధరపెంచి పేద ప్రజలపై పెనుబారం మోప్పుట కు సిద్ధమైందని వార్తలు వస్తున్నాయిఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ఉన్న వ్యాపారవేతలకు అధిక లాభాలను తెచ్చి పెట్టేందుకు బిజెపి ప్రభుత్వం అహర్నిశలు కష్టపడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై అధిక సుంకాల భారాన్ని మోపుతుందని ఆయన అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా నియంత పాలన కొనసాగిస్తుందని ఈ బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పెంచిన ధరలను తగ్గించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవ గౌడ్ , వార్ల వెంకటయ్య జిల్లా సమితి సభ్యులు శంకర్ గౌడ్ , బిజ్జ శ్రీనివాసులు , మారేడు శివశంకర్ తిమాజీ పెట్ట ఖాజాఏ ఐ వై ఫ్ జిల్లా సహాయ కార్యదర్శినా కె సుమల శివకృష్ణ , శీను , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలి -సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజల మీద దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని తీవ్రంగా కేంద్ర ప్రభుత్వం మీద మండిపడ్డారు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు జయలక్ష్మి. డివిజన్ నాయకులు హాజీ భీమేష్లు కోటకొండ భగత్‌సింగ్ చౌరస్తాలోకాళీ సిలిండర్లతో నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 400 ఉన్న సిలిండర్ ని 1000 రూపాయల పెంచిన ఘనత కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అధికారంలో మూడోసారి వచ్చినా కూడా ధరలు పెంచుకుంటూ సామాన్య ప్రజల నడ్డి పిరుస్తున్నారు అని అన్నారు. సిలిండర్ పెట్రోల్ బ్యాంకుల వడ్డీలు పెంచుకుంటూ పోతూ ఉన్న పాలకులు. ఎవరైనా ఉన్నారు అంటే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమే అని అన్నారు నెంబర్ వన్ పాలకులు . ఆదాని అంబానీ ముఖేష్ అంబానీ లా రుణాలను మాఫీ చేస్తూ సామాన్య నడ్డి విరుస్తూ ప్రజలను అన్నారు. నిన్నటికి నిన్న 50 రూపాయలు సిలిండర్ ధర పెంచడంతో గ్రామాల్లో ఉంటున్న పేద మహిళల పరిస్థితి ఏమిటో బిజెపి వారు ఆలోచించాలని అన్నారు. ఉచితల పేరుతో మొదటికి మోసం చేసి తర్వాత అమాంతం ధరలను పెంచుకుంటా పోతున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ పిలిచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంబడి తగ్గించాలని లేకపోతే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రజలే చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ కనకప్ప సుభాష్ వెంకటయ్య లక్ష్మీ గుండెగారి పద్మమ్మ లక్ష్మి సాబీర్ మిట్టే కాశీం బాలప్ప కొత్వాల్ యూసుఫ్ ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**వంగూరు మేజర్ న్యూస్ :** మండలం లో బుధవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంతో పాటు మండల కేంద్రంలోని బ్యాంకు చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ పై ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. వంట గ్యాస్ పై 50 రూపాయలు పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల



కార్యదర్శి బండపల్లి బాలస్వామి సిఐటియు మండల కార్యదర్శి శివరాములు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య బండపల్లి సురేష్ భీమయ్య బాలస్వామి పెదరాములు నరేష్ ప్రేమ్ కుమార్ క్యామఆంజనేయులు రవి మల్లయ్య బాలస్వామి చింత భీమరాజు మఠ్రిపల్లి రామస్వామి లక్ష్మయ్య సుల్తాను పుల్లయ్య నారాయణ మల్లయ్య శంకర్ సాయిలు చిన్నయ్య క్యామ పర్వతాలు సాలె రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, సిలిండర్ ధరలను తగ్గించాలి.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పెంచిన పెట్రోల్, సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండు చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు, పెట్రోల్, డీజిల్ కు రెండు రూపాయలు, వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు, నేరటి రాజు, రామస్వామి, దుబ్బ ప్రశాంత్, పోలె రాజు, గంజి శివుడు, భూపాల్, మైబు, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్టీయూ తెలంగాణ తోనే సాధ్యం - పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి.



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వంతో చర్చించి పెండింగ్ లో ఉన్న అన్ని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. వేసవిలో పదోన్నతుల కొరకు ప్రాతినిధ్యం చేశామని తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ తెలంగాణ పద్నాలుగవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సర్వీస్ రూల్స్ రూపకల్పన, ఆరోగ్యపథకం అమలు, పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అమలు పై ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ యుగంధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, గోనెల శ్రీధర్, భూపతి సింగ్, రామచందర్ రాథోడ్, అన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## కుంటలో మునిగి వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం లక్ష్మి తాండ లోని కొత్త కుంటలో కిషన్ ( 39) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బుద్ధారం ధర్మయ్య తాండకు చెందిన కిషన్ భార్య భర్తల మధ్య గొడవ పడి లక్ష్మీ తాండాలో పనిచేసుకొని జీవన కొనసాగిస్తూ ఉండేవాడు అయితే తన చిన్నాన మోటార్ సరిగా పనిచేయడం లేదని మోటార్ చూస్తూ ప్రమాదవశాత్తు నీటిలో ఈత రాకపోవడంతో మునిగి చనిపోయాడని తల్లి కోటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్‌లతో యువత భవిష్యత్తుకు ముప్పు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్ లతో యువత భవిష్యత్తుకు ముప్పు జాగ్రత్తగా ఉండండి సమాచారం ఇవ్వండి బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవమని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకీ తెలిపారు. జిల్లాలో ఎవరైన క్రికెట్ ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360 సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## చలివేంద్రంలో ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ ప్రారంభం : రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల 1981–83 మధ్య ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థుల సమూహము చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఎదవిధిగా శ్రీరామనవమి రోజు ప్రారంభించిన చలివేంద్రంలో మొదటి బుధవారం రోజు మజ్జిగ పంపిణి చేశారు. అలాగే ప్రతి బుదవారం రోజు ఉదయం 11 గంటలకు రెండు గంటల వరకు జరపాలనుకున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని 1981-83 ఇంటర్ గ్రూప్ విద్యార్థులైన బి వెంకట నరసింహారెడ్డి బోర్ మెకానిక్ ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ డి సత్యనారాయణ, రామకృష్ణ కళ్యాణి, నాగభూషణం విశ్వ హిందూ పరిషత్ నాయకుడు కే. మేలగిరిరావు కే సత్యనారాయణ, సాక సాయిబాబా, ఎస్ .సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు మజ్జిగ దాత అయిన జి లక్ష్మీదేవిరఘురాములు టీచర్ మహబూబ్ నగర్ గారి తరఫున దాదాపు 200 మందికి మజ్జిగను పంపిణి చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల మరింత భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు కై అయ్యవారిపల్లి గ్రామస్థులు 35 వేలు అందజెత... ఎస్ఐ రాముడు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాలలో మరింత భద్రత, మరియు సమాజశాంతి, శాంతి భద్రతలు మెరుగుపడే అవకాశం ఉంటుందని ఎస్సై రాముడు తెలిపారు. బుదవారం రోజు ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలో ప్రజలకు, గ్రామ పెద్దలకు సీసీ కెమెరాల ఆవశ్యకత వాటి ఉపయోగాల గురించి ఎస్సై రాముడు, పోలీస్ సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలందరూ కలిసి 35 వేల రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు ఇవ్వడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాముడు మాట్లాడుతూ... గ్రామలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను అరికట్ట వచ్చు అని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నాయని తెలుసుకొని దొంగతనాలు ఇతర అసాంఘిక నేరాలు జరగకుండా అరికట్టవచ్చని తెలిపారు. గ్రామాలలోని ప్రధాన మార్గాలలో, చౌరస్తాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అక్కడ భద్రత మెరుగుపడుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు ద్వారా నమోదైన వీడియోలు ఆధారంగా చాలా మంది నేరస్తులను పట్టుకోవడం జరిగిందని వివరించారు. గ్రామాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్ లో జియో ట్యాగ్ చేయడం వల్ల గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే త్వరితగతిన చేరుకొని శాంతి భద్రతలు పరిరక్షించవచ్చని ఎస్ఐ సూచించారు. అయ్యవారి పల్లి గ్రామ పెద్దలందరూ సానుకూలంగా స్పందించి 35 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది అని త్వరలో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే భవిష్యతు పోరాట లక్ష్యం





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** కేంద్రంలో, రాష్ట్రాల్లో బహుజనుల రాజ్యాధికారమే భవిష్యతు పోరాట లక్ష్యంగా ముందుకు సాగుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీ సవాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాని బీసీ సంఘం నాయకులు గంగనమోని కిరణ్, నాయినోళ్ల బాల్ రాజు: గౌడ్, దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకుడు మంగి విజయ్లుతో కలిసి ఆవిష్కరించారు. పూలే విగ్రహా ఆవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయ్యే చట్ట సభల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఆయా పార్టీలు సీట్లు కేటాయించకపోతే అన్ని స్థానాల్లో యిహుజనులు పోటీలో ఉండి గెలిచి సత్తా చాటాలని అన్నారు అనగారిన వర్గాల ప్రజలంతా ఏకతాటిపై వచ్చి ఐకమత్యంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడిని ఎమ్మెల్యేగా, ఎం గెలిపించుకుంటేనే రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటుందన్నారు. రాజ్యాధికారం సాధిస్తేనే మన బతుకులు మార్చుకునే చట్టాలు చేసుకుంటామన్నారు. బీసీ నినాదం ముప్పై ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని, బీసీల్లో ఇంతటి చైతన్యం బిజినేపల్లిలో చూస్తున్నానని, బహుజనుల ఐక్యత కోసం పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ సిద్ధాతంతో పోరాటం చేస్తేనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. సిద్ధాంతం రూపొందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాని ఆవిష్కరించుకోవడంతోనే ఆగిపోకుండా ఆయన చూపిన బాటలో సాగాలన్నారు. దేశంలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్కు గాంధీ, నెహ్రూల సిద్ధాతం, కవ న్యూనిస్టులకు మార్చిజం, బీజేపీకి హెడ్గేవార్, గోల్వాల్కర్ సిద్ధాంతాలు, బీఆర్ఎస్ కేసీఆర్ సిద్ధాంతకర్తగా మార్గదర్శకత వహించి పోరాటం చేయడంతోనే దేశ స్వాతంత్రం, కార్మికుల హక్కుల సాధన, హిందూ భావజాల వ్యాప్తి, ప్రత్యేక తెలంగాణ సాధ్యమయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఏకమై సిద్ధాంతపరంగా ముందుకు సాగితేనే లక్ష్యం చేరుకుంటామని దిశ నిర్దేశనం చేశారు. ముందుగా బహుజనులకు భూమిపై హక్కు, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ అవకాశాలు సాధిస్తేనే రాజ్యాధికారం బహుజనులకు వస్తుందన్నారు. 198 ఏండ్ల క్రితమే. బహుజనుల హక్కుల కోసం వెలుగెత్తి చాటిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిస్తే సమ సమాజ స్థాపన కల నెరవేరుతుందన్నారు. అంతకు ముందు ప్రొఫెసర్లు డాక్టర్ పెట్సేటి మల్లికార్జున్, డాక్టర్ సాయిబాబా, బీసీ రాష్ట్ర నాయకుడు దిలీపాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ లు మాట్లాడారు. అంతకు ముందు గిద్దె రాం నర్సయ్య రేలారే గంగ, జయప్రకాశ్, డప్పు లక్ష్మణ్, రాజు, విజయకాంత్ల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పూలే విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి ఆరు వేల మందికి పైగా బహుజనులు హాజరయి విజయవంతం చేయడంపై నిర్వహకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బీసీ సంఘం గౌరవ అధ్యకుడు వెంకటస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, సత్యశీల సాగర్, రామన్ గౌడ్, రఘుబాబు, రాము నాయక్, గంగారం అశోక్, గోవిందు నాగరాజు, గంగనమోని తిరుపతయ్య, ఇండ్ల శ్రీను. తుమ్మల అల్లోజీ, దేషెట్టి రాజేష్ వ ఎల్లేష్ గౌడ్, పృద్వీరాజు, సుదర్శన్, దామోదర్, కిషోర్, విజయ్, బంగారయ్య, తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి మూల్యాంకన పారితోషికం పెంచాలి

## - రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మికి పీఆర్టియూ తెలంగాణ విజ్ఞప్తి

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి మూల్యాంకన విధులలో ప్రత్యేక సహాయకులు(స్పెషల్ అసిస్టెంట్స్) గా విధులు నిర్వహిస్తున్న ఎస్జీటీలకు ఇచ్చే పారితోషికాన్ని ఇప్పుడు ఇచ్చే 150 రూపాయల నుండి 1000 రూపాయలకు పెంచాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు విజ్ఞప్తి చేసారు. బుధవారం మహబూబ్ నగర్ లోని మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్ లో నిర్వహిస్తున్న మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆర్జేడీ శ్రీమతి విజయలక్ష్మి ని కలిసిన పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు కలిసి పలు విషయాలను ఆర్జేడీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేక సహాయకులు (స్పెషల్ అసిస్టెంట్లు) గా విధులు నిర్వహించే ఎస్జీటీలు ప్రతిరోజూ 400 నుండి 500 జవాబు పత్రాలను పరిశీలిస్తారని కావున ఎంతో ఒత్తిడితో కూడుకున్న పనికి తగ్గ పారితోషికం వారికి అందడంలేదని, కావున వారికి రోజుకు వెయ్యి రూపాయలు పారితోషికం అందించాలని వివరించారు. అదేవిధంగా చీఫ్ ఎవాల్యువేటర్స్(సీఈ) గా మరియు అసిస్టెంట్ ఎవాల్యువేటర్స్(ఏఈ) గా పనిచేసే స్కూల్ అసిస్టెంట్లకు కూడా వారికి ఇచ్చే డీఏ రోజుకు నాలుగు వందల రూపాయల నుండి వెయ్యి రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. –మూల్యాంకనం చివరి రోజునే పారితోషికం అందించాలి మూల్యాంకన కార్యక్రమం ముగిసే చివరి రోజునే విధులు నిర్వర్తించిన అందరికీ పారితోషికం అందించాలని శ్యామ్ బాబు ఆర్జేడీ విజయలక్ష్మి ని కోరారు. దీనికి ఆర్జేడీ స్పందిస్తూ ,ఎస్జీటీలకు అతి తక్కువ పారితోషికం ఇస్తున్న మాట వాస్తవమేనని కావున పారితోషికం పెంపు అంశాన్ని డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గత సంవత్సరం వలె ఆలస్యం లేకుండా పారితోషికం ఇస్తామని తెలిపారు. ఆర్జేడీ వెంట జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కమలాకర్, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ జిల్లా కార్యదర్శి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పండించే ఏ రైతు కూడా నకిలి విత్తనాలతో మోసపోకుండా చూడాలి :

## - జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి పంట పండించే ఏ రైతు నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ పై ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా లోకి నకిలీ విత్తనాలు రావడం గానీ, వినియోగం కానీ జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పాటు రాష్ట్ర డీజీపి రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీ లతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్బంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు, నేరాల నియంత్రణ , శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా కానీ జరగకుండా పూర్తిగా నియంత్రించాలని , అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని, అవసరం ఐతే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎస్పి వై మొగులయ్య , గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టంగుటూరి శ్రీను, రవి బాబు, టాటా బాబు , సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై, ట్రైనీ ఎస్సై లు, పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బాస్)ను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** దళిత,గిరిజన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మెస్ చార్జీలను తక్షణం చెల్లించాలని మహబూబ్నగర్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు ఆంగోత్ గోవింద్ నాయక్ బుధవారం డిమాండ్ చేశారు. బకాయి పద్ద నిధులను తక్షణం విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం. కార్పొరేట్ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం గత 25 సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం పేరుతో జిల్లాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివించే పథకం అన్నారు. దీనివలనా ఇప్పటివరకు వేలాదిమంది ఎస్సీ,ఎస్టీ –విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, ఉద్యోగ అవకాశాలు పొందారు. ఇటువంటి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చి రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నదని అన్నారు. గత ఏడాదిన్నర కాలంగా ప్రైవేటు పాఠశాలలకు మెస్ చార్జీలు,స్కాలర్ షిప్ రూపంలో బకాయి పద్ద 130 కోట్లు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నదన్నారు. ఈ పథకం రద్దు అయితే ఎస్సీ,ఎస్టీ పిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దళిత గిరిజన సంఘాలు స్పందించి ఉద్యమను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## సలేశ్వరం క్షేత్ర దర్శనానికి వెళ్లే భక్తులు ఆర్.టి.సి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - డిపో మేనేజర్ యాదయ్య

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సలేశ్వరం క్షేత్ర లింగమయ్య స్వామి జాతర"ఈనెల 12.04.25 చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున జరుగును. కనుక ఈ జాతరకు గాను ప్రజలకు మరియు భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నాగర్ కర్నూల్ డిపో వారు ప్రత్యేక బస్సులు భక్తుల రద్దీకి అనుగుణంగా నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ నుండి తేదీ. 11.04.2025 నుండి 13.04.2025 వరకు బస్సులు నడుపబడును. కావున ప్రజలు మరియు భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోగలరని కోవాలని డిపో మేనేజర్ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు భక్తులు ప్రైవేటు వాహనములను ఆశ్రయించకుండా కేవలం ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి స్వామి వారిని దర్శించుకోగలరని విజ్ఞప్తి చేశారు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం !సుఖవంతం !! శుభప్రదం అని పత్రికా ముఖంగా నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య గారు ఒక ప్రకటనలో తెలియజేశారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సన్నబియ్యం పంపిణీనీ ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి మరియు మదనపురం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని ఎమ్మెల్యే జియంఆర్ అన్నారు, గ్రేడ్-ఏ రకం (సన్నాలు) ధాన్యం క్వింటాకు రూ.2,320, సాధారణ రకం (దొడ్డు) ధాన్యం క్వింటాకు రూ.2,300 మద్దతు ధర ఇస్తామని, సన్నరకం ధాన్యం క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని అన్నారు. రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. రైతులెవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు, ధాన్యం కొనుగోళ్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, గన్ని బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, రాజవర్ధన్ రెడ్డి, వడ్డే రాములు మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఈ వీ ఎం గోదాం పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించారు : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఈ.వి.యం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాండు నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## నేడు జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ కార్యకర్తల భారీ సభ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని స్థానిక సింగారం గెట్ దగ్గర జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తల సమావేశంలో నారాయణ పేట జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి దిశ నిర్దేశం చేయనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గంలో ఉన్న ప్రతి నాయకులు, కార్యకర్తలు బి.ఆర్.ఎస్. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు.

## స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించిన మంత్రులు జూపల్లి, తుమ్మల, ఎమ్మెల్యేలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** గుజరాత్‌లోని సత్పురా, వింధ్యాంచల్ పర్వత శ్రేణుల్లోని నర్మదా నది తీరంలో.. కెవాడియా ప్రాంతంలో.. ఉన్న సర్దార్ వల్లబాయ్ పటేల్ ఐక్యతా (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ) విగ్రహాన్ని, టెంట్ సిటీని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సందర్శించారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పెట్టుబడులను, పర్యాటకులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో నూతన పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా దేశీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రదేశాలను సందర్శించి, తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని దీంట్లో భాగంగానే స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, టెంట్ సిటీని సందర్శించామని మంత్రి జూపల్లి తెలిపారు. 2027 %ు% 2028 సంవత్సరాల్లో తెలంగాణ జరగనున్న గోదావరి, కృష్ణ పుష్కరాలకు సంబంధించి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టెంట్ సిటీలో ఉన్న వసతులను అధ్యయనం చేశామని చెప్పారు. ఇలా తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రుల వెంట పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల. నిర్మాణం గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం పోతన్ పల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ గృహం మంజూరైన సూర్య కళ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు కలెక్టర్ భూమి పూజ చేశారు.గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలించారు. పోతన్ పల్లి లో మొత్తం 129 లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు అయినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సూర్య కళను ఇంటి నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మంజూరైనందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు గ్రామం లో ఇందిరమ్మ లబ్ధి దారులతో మాట్లాడి అందరికీ ఇండ్లు మంజూరైనవా అని అడిగి తెలుసుకున్నారు.గ్రామం లో స్వయం సహాయక మహిళా సంఘం లో సభ్యులుగా ఉన్నారా అని అడిగారు. మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే మహిళా సంఘం తోడుగా ఉంటుందని అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చు వస్తుంది అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ప్రతి ఒక్కరూ బేస్మెంట్, చెత్తు, ప్లాస్టింగ్ కి ఎంత ఖర్చు వస్తుంది అని ప్రతి ఒక్కరు తెలుసుకొని అవగాహన కలిగి ఉండాలని, వీటి పైన మీకు అవగాహన ఉండాలని వివరించారు. అక్కడనుండి హమాలి శివమ్మ ఇంటి దగ్గరికి వచ్చి మీకు బేస్ మెంట్ కావడానికి ఎంత ఖర్చు వచ్చిందని అడిగింది. అధికారులు నిత్యం పరిశీలించి లబ్ధిదారులను ఇండ్లు నిర్మాణం చేసుకునేలా లబ్ధి దారులను ప్రోత్సహించాలని, తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం కట్టే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు బేస్ మెంట్ కొరకు గుర్తించిన 12 మంది నిరు పేద మహిళలకు లక్ష రూ. ల బ్రిడ్జి లోన్ మంజూరు చేయాలని డి.అర్.డి. ఓ,ఎల్.డి.ఎం.లను ఆదేశించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పై మాసన్ లకు,లబ్ధి దారులకు శిక్షణ గ్రామం లో నిర్వహించాలని గృహ నిర్మాణ పి.డి ని ఆదేశించారు. లబ్ధి దారులకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్, డిఆర్డిఓ నరసింహులు, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్ ,తహశీల్దార్ సుందర్ రాజ్,ఎం.పి.డి. ఓ కరుణ శ్రీ సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సజావుగా కొనసాగుతున్న 'పది' మూల్యాంకనం,32.63% పూర్తి -డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా కొనసాగుతుందని, నేటి వరకు 32.63 శాతం ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి మూల్యాంకన ప్రక్రియలు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గదుల్లో జరుగుతున్న మూల్యాంకనం ప్రక్రియను ఆయన పరిశీలించి అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను, అత్యంత పరిస్థితిలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సకు సంబంధించిన మందులను ఆయన పరిశీలించారు. బుధవారం మూల్యాంకనం మూడో రోజుకు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 6761, హిందీ 6089, ఇంగ్లీష్ 4144, లెక్కలు 7175, ఫిజికల్ సైన్స్ 8331, బయోసైన్స్ 5098, సోషల్ 5908 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు. బుధవారం వరకు మొత్తం 43898 పేపర్లు మూల్యాంకనం పూర్తి అయినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, యాదగిరి కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా దేవి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఐఓ డాక్టర్ పద్మజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు,అటెండెన్స్ రిజిస్టర్ ను మరియు టీకాల నిలువ మరియు శీతలీ కరణ స్థితిగతులను ఫార్మసిస్టు రాఘవేందర్ ను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో కాన్పులు ఓపి సేవలు,మిషన్ ఇంద్రధనస్సు సర్వే గురించి అడిగారు.నవాబుపేట్ ఉపకేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు.వాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలించి,పిల్లలందరికీ సకాలంలో టీకాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేష్ సూపర్వైజర్,రాములు ఎంపీహెచ్ఈఓ, బాలమ్మ, శ్రీనివాసులు ,జయశీల, విజయ, శరభలింగం ,శ్రీనివాసులు, శారద, సువార్త కవిత,వాహబ్,ఆశా వర్కర్లు లక్ష్మి,మాధవి,సరోజ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757